స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్‌లోని పలు ప్రాంతాల్లో తనిఖీ చేస్తున్న బాంబ్ స్క్వాడ్ బృందం

- **ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి**

మెదక్, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ)/మెదక్ అర్బన్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయాలని, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శకటాలు తిరిగే ప్రదేశాన్ని ఏర్పాటు చేసే స్థలాన్ని, వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి, వాహనాల పార్కింగ్‌కు పక డ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజ రయ్యేలా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుం డా అధికారులు చూసుకోవాలన్నారు. అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రొటోకాల్‌ను పరిశీ లించారు. వేడుకల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ కమాండర్‌గా జిల్లా ఆర్మూడ్ శైలేందర్ వ్యవహరించనున్నారు. వారితో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, జిల్లా ఆర్మూడ్ డీఎస్పీ రంగనాయక్, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐలు రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా సాయుధ దళ డీఎస్పీ రంగనాయక్ ఆధ్వర్యంలో జిల్లా బాంబ్ డిటెక్షన్, డిప్యూజ్ లేదా డిస్పోజల్ స్క్వాడ్ మెదక్‌లోని పరిసరాలను తనిఖీ చేశారు. జిల్లాలో జనసాంద్రత అధికంగా ఉన్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, గవర్నమెంట్ కార్యాలయాలు, సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహించారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురు మృతి

- **మెదక్‌లో టిప్పర్ ఢీకొని ఒకరు, కౌడిపల్లిలో ఉరేసుకుని ఒకరు, చేగుంట మండలంలో పరిస్థితి విషమించి ఇద్దరు మృతి**

ఆంజనేయులు (ఫైల్)

బండారి బుచ్చవ్వ (ఫైల్)

కొప్పులపల్లి మల్లేశం(ఫైల్)

చేగుంట, ఆగస్టు 14: చికిత్స పొందుతూ పరిస్థితి విషమించ డంతో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన చేగుంట మండలం బోనాల్, కర్నాల్‌పల్లిలో బుధవారం జరి గింది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనాల్ గ్రామానికి చెందిన బండారి బుచ్చవ్వ(65) ఇంట్లో చిన్నపాటి గొడవతో మంగళవారం పురుగు మందు తాగింది. చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతిరాలికి భర్త మల్లయ్య, కుమారుడు ఎల్లం ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

కర్నాల్‌పల్లిలో....

కర్నాల్‌పల్లికి చెందిన కొప్పులపల్లి మల్లేశం(40) పరిస్థితి విష మించి మృతి చెందాడు. ఐదు రోజుల క్రితం బంధువుల శుభ కార్యానికి వెళ్లాడు. దొమకొండ బైపాస్ వద్ద రోడ్డు దాటుతుం డగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో మల్లేశంకు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ గాంధీ దవాఖానకు తర లించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, కూతురు ఉంది.

మెదక్‌లో టిప్పర్ ఢీకొని..

మెదక్ అర్బన్, ఆగస్టు 14: టిప్పర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధ వారం జరిగింది. పట్టణ సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన నాగమల్లి శ్రీనివాస్ (74) ఉదయం బోరంచమ్మ దేవాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో రాందాస్ చౌరస్తా వద్ద టీఎస్ 29 టీ 8191 గల టిప్పర్ ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకు మృతదేహాన్ని తరలించారు. మృతుడి కొడుకు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు.

కౌడిపల్లిలో ఉరేసుకుని..

కౌడిపల్లి, ఆగస్టు 14: మనస్తాపం చెంది చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన కౌడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కంచన్‌పల్లి గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు, కుటుంబీకుల తెలిపిన వివరాల ప్రకారం.. కంచన్‌పల్లికి చెందిన చౌదరిపేట ఆంజనే యులు(22) మూడు నెలల క్రితం చేగుంట మండలం వడి యారం గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. ఇంటికి వచ్చిన మూడో రోజు ఇరువర్గాల సమ క్షంలో మాట్లాడగా, అమ్మాయి తల్లిదండ్రులతో వెళ్లిపోయింది. దీంతో ఆంజనేయులు ప్రేమించిన అమ్మాయి దూరమైందని మనస్తాపం చెందాడు. బుధవారం ఉదయం పొలానికి వెళ్లిప స్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు ఎంతకి రాకపోవడంతో తండ్రి మల్లేశం పొలం వద్దకెళ్లి చూశాడు. చెట్టుకు చీరతో ఉరేసుకుని మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చేగుంట: నార్సింగి పీహెచ్‌సీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

- **సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**
- **అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

కౌడిపల్లి: దవాఖానను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

చేగుంట, ఆగస్టు14: ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశిం చారు. బుధవారం నార్సింగిలోని పీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో రోగు లకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలిం చారు. సీజనల్ వ్యా ధులకు సంబంధిం చిన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యక్యాం పులు ఏర్పాటు చే యాలని సూచించారు. తహసీల్ కార్యాలయంలో రికార్డులు పరిశీ లించారు. ఆయనతో తహసీల్దార్ ఖరీం, డాక్టర్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, ఆగస్టు 14: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. కౌడిపల్లి దవాఖా నను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశా లలు, హాస్టళ్లు, ఇండ్లలోని పరిసరాలు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

వేర్వేరు ఘటనల్లో పలువురికి గాయాలు

విద్యుదాఘాతంతో రైతుకు, బొలెరో ఢీకొని ముగ్గురికి..

గాయపడ్డ రైతు

రామాయంపేట, ఆగస్టు 14: విద్యుదాఘాతంతో రైతుకు తీవ్ర గాయాలైన ఘటన మండలం లోని రూన్సీలింగాపూర్‌లో బుధవారం జరిగింది. వివరా ల్లోకి వెళితే గ్రామానికి చెందిన రైతు శాలిపేట లక్ష్మయ్య తన బోరుమోటరు నడవడం లేదని పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కి మరమ్మ తులు చేస్తున్నాడు. దీంతో విద్యుత్ షాక్ తగిలి రైతు కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావ డంతో 108 అంబులెన్సులో స్థానిక ప్రభుత్వ దవాఖానకు, పరిస్థితి విషమంగా ఉండ డంతో గాంధీ దవాఖానకు తర లించారు.

చేగుంటలో..

చేగుంట, ఆగస్టు 14: బొలెరో వాహనం ఢీకొని పలువురికి గాయాలైన ఘటన నార్సింగిలో జరిగింది. నర్సంపల్లి రోడ్డులో బొలెరో వాహనాన్ని డ్రైవర్ తోట శేఖర్ అజాగ్రత్తతో నడుపుతూ పాదచారు లకు, దిచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. బాధితులను స్థానిక దవాఖానకు తరలించి నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వెల్దుర్తి, ఆగస్టు 14: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి ఏఎస్సై సాద త్‌మియా అన్నారు. బుధవారం సైబర్ నేరాల తీరు, వాటిని అరికట్టడానికి తీసుకో వాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని, ఏవైనా అన్‌లైన్ లింకులు పంపి, వాటిని అనుసరించాలని చెప్పినా, ఓటీపీలు చెప్పా లని ఫోన్ చేసినా ఎవరికీ బ్యాంకు వివరాలు, ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. అనవసర లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

పోలీసుల అదుపులో దొంగతనానికి పాల్పడ్డ నిందితుడు శివకృష్ణ

రామాయంపేట, ఆగస్టు 14: రామాయం పేటలో ఒంటరిగా నివసిస్తున్న మహిళ నగ లు దోచుకున్న వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. బుధవారం రాత్రి రామాయం పేట పోలీస్‌స్టేషన్‌లో సీఐ.వెంకటరాజగౌడ్ విలేకరుల సమావేశంలో నిందితుడిని ప్రవేశ పెట్టారు. సీఐ వెంకటరాజగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన చంద్రపు అనసూయ దోభీగల్లిలోని తన చిన్న కొడుకు ఇంట్లో ఉంటున్నది. స్థానిక సుభాష్ రోడ్డులో ఉన్న దొమ్మాట శివకృష్ణ, ఈ నెల 12న ఒంటరిగా ఉన్న అనసూయ ఇంట్లోకి వెళ్లి ఆమె మెడలోని నాలుగు తు లాల పుస్తెల తాడును దొంగిలించాడు. అదేరోజు బాధిత కుటుంబీకులు రామాయంపేట పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ పర్యవేక్ష ణలో పోలీసులు నిందితుడిని వల పన్ని పట్టు కున్నారు. విచారణలో నిందితుడు శివకృష్ణ తానే బంగారం దొంగిలించానని ఒ ప్పుకు న్నాడు. నిందితుడి వద్ద ఉన్న నాలుగు తులా ల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

సీసీ కెమెరాలపై అవగాహన కలిగి ఉండాలి

సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట, ఆగస్టు 14: కల్వకుంటలో సీసీ కెమెరాలపై గ్రామ స్తులకు ఎస్సై శ్రీనివా స్‌రెడ్డి బుధవారం అవ గాహన కల్పించారు. నేరాల నియంత్రణ, నేరానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకో వడం వంటి వాటిలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని వివరిం చారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకురావాలని కోరారు. ఏఎస్సై జైపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

రెవెన్యూ బకాయిల్లో రైస్‌మిల్ వేలం

వేలంపాట నిర్వహిస్తున్న తహసీల్దార్ గఫర్‌మియా

కొల్చారం, ఆగస్టు14: మండ లంలోని సీతారా మాంజనేయ ఇండస్ట్రియల్ రైస్ మిల్ ప్రభుత్వం బహిరంగ వేలం పాట నిర్వహించి నట్లు తహసీల్దార్ గఫర్‌మియా తెలి పారు. బుధవారం కొల్చారం తహసీ ల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. నర్సాపూర్‌కు చెందిన పైడి శ్రీధర్‌గుప్తా రూ.57కోట్లు బకాయి ఉండగా మండలంలోని వరిగుంతం గ్రామ శివారులో శ్రీధర్ గుప్తాకు చెందిన ఆస్తులు వేలం వేశారు. ప్రభుత్వం ధర ప్రకారం రూ.10 కోట్ల 24 లక్షల 2 వేల 046 నిర్ణయించారు. సంగా రెడ్డి జిల్లా పెద్దాపూర్‌కు చెందిన విఠల్‌రెడ్డి రూ.10 కోట్ల 51 లక్షల వెయ్యి 116 దక్కించుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

డైట్‌లో అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 14: డైట్‌లో అతిథి అధ్యాపకులుగా 16 పోస్టులు ఉన్నా యని, వాటికి అర్హులు దరఖాస్తు చేసుకోవా లని డీఈవో రాధాకిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హవేళీఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లోని వివిధ విభాగాల్లో 16 పోస్టులు ఉన్నాయని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 21వ తేదీలోగా డైట్‌లో అందజే యాలని పేర్కొన్నారు.

16న స్పాట్ కౌన్సెలింగ్

శివ్వంపేట, ఆగస్టు 14: నర్సాపూర్‌లోని యూఆర్‌జేసీ కళాశాలలో ఈ నెల 16న మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వ హించనున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ రవి తెలి పారు. ఎంపీసీలో ఎస్టీ-18, బీసీ-1, ఓసీ-1, బైపీసీలో ఎస్టీ-8, బీసీ-1, ఓసీ-1 సీ ట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారుడి ప్రతిభ

అంకిత్‌నాయక్

రామాయంపేట, ఆగస్టు 14: జాతీయ బాలుర ఫుట్‌బాల్ టోర్నీలో రామాయంపేటకు చెందిన అంకిత్‌నాయక్ ప్రతిభ కనబరిచాడు. మణిపూర్‌లో బుధవారం జరిగిన జాతీయ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో ఆ రాష్ట్ర జట్టును ఓడించడంలో కీలకంగా వ్యవహరించాడు. ఫైనల్‌లో మంచి ప్రతిభ కనబర్చాలని పట్టణవాసులు కోరుతున్నారు.

రక్తదానాన్ని విజయవంతం చేయాలి

శివ్వంపేట, ఆగస్టు 14: నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి భర్త స్వర్గీయ లక్ష్మారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్‌లో గురువారం నిర్వహించే రక్తదానాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ కోరారు. నర్సాపూర్ కంజర్ల శంకర్‌యాదవ్ గార్డెన్‌లో జరిగే రక్తదాన శిబిరానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తా

రామాయంపేట, ఆగస్టు 14: రాష్ట్రంలోని పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తానని రా ష్ట్ర పద్మశాలీ కన్వీనర్ బూర మల్లేశం తెలిపా రు. బుధవారం రామాయంపేటకు విచ్చేసి న ఆయన మాట్లాడారు. పద్మశాలీ రాష్ట్ర కమిటీకి ఎన్నికలు జరుగుతున్నాయని , తాను రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీలో ఉన్నాన న్నారు. తనకు ఓట్లేసి అధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. ఆయనతో సంఘం జిల్లా అధ్యక్షుడు భద్రయ్య, మండల అధ్య క్షుడు మద్దెల రమేశ్, నాయకులు బల్ల యాదగిరి, సుధాకర్, బల్ల రాజయ్య, శ్రీపాల్, ధర్మపురి, స్వామి ఉన్నారు.

రావి ఆకుపై భారతమాత చిత్రం

మనోహరాబాద్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకుని రావి ఆకు పై దేశ చిత్రపటంలో భారతమాత చిత్రాన్ని గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు మనోహరాబాద్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యా యుడు బ్రహ్మచారి.


ఒప్పంద పత్రాలు చూపుతున్న బీవీఆర్ఐటీ కళాశాల బృందం

నూతన ఒప్పందంతో మరిన్ని పరిశోధనలు

శివ్వంపేట, ఆగస్టు 14: బీవీఆర్ఐటీ, ఐకేపీ ప్రైమ్ మధ్య నూతన ఒప్పందంతో బీవీఆర్ ఐటీ కళాశాల విద్యార్థులకు మరిన్ని ఇంక్యూ బేషన్ సదుపాయాలు, పరిశోధన సాధనాలు అందుబాటులోకి రానున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దుబే అన్నారు. ఈ నెల 9న విద్యా, పరిశోధన రంగంలో మరో కీలక ముందడుగు పడిందని, 13న ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు పరిశోధన, నూతన ఆవిష్కరణలకు అనువైన వాతావ రణం సృష్టించబడుతుందన్నారు.

విష్ణు పాఠశాలలో మూడురోజుల శిక్షణ పూర్తి

విద్యార్థులు తయారు చేసిన పరికరాలు

శివ్వంపేట, ఆగస్టు 14: వినూత్న ఆలోచనలు -సృజ నాత్మక పెంపొందింపు అనే అం శంపై 8వ తరగతి విద్యా ర్థులకు నర్సాపూర్‌లోని విష్ణు ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా శిక్షణ ఇస్తున్నారు. ప్రొఫెసర్లు సుబ్బారావు, రాము ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు బుధవారం ముగి శాయి. వివిధ నమూనాలను విద్యార్థులతో తయారు చేయించి వారిలోని సృజనాత్మ కతను పెంపొందించారు. అ నంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జామీ, వైస్ ప్రిన్సి పాల్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

78వ ఆకారంలో విద్యార్థులు

శివ్వంపేట, ఆగస్టు 14: నర్సాపూర్ జడ్పీహె చ్ఎస్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 78వ ఆకారంలో విద్యా ర్థులను కూర్చోబెట్టి బుధవారం ప్రదర్శిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, సామ్యనాయక్, వెంకట్‌రెడ్డి, బాలకి షన్, శ్రీనివాస్, రమేశ్, రాజశ్రీకాంత్‌గౌడ్, సుచరిత, లక్ష్మి, సునీత, పుష్పలత తదిత రులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

రాయిలాపూర్ రైతువేదికలో ఆయిల్‌పామ్ దిగుబడిపై అవగాహన

రామాయంపేట, ఆగస్టు 14:ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడులు వస్తాయని, రైతు లు సాగుకు ముందుకు రావాలని ఫీల్డ్ ఆఫీ సర్ సాయి పేర్కొన్నారు. బుధవారం మండ లంలోని రాయిలాపూర్ రైతువేదికలో సమా వేశం ఏర్పాటు చేసి ఆయిల్‌పామ్ సాగుపై సూచనలు సలహాలిచ్చారు. మూడేండ్ల నుంచి మొదలై 30 ఏండ్ల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

సైబర్ వలలో మరో వ్యక్తి..

శివ్వంపేట, ఆగస్టు 14: అత్యాశకు పోయి సై బర్ మోసగాళ్ల వలలో ఓ వ్యక్తి పడిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండలానికి చెందిన ఓ వ్యక్తికి గుర్తుతె లియని నంబర్ ద్వారా ఫోన్ చేసి మీకు రూ.10 లక్షల లోన్ వస్తుందని, ఇన్సురెన్స్ ప్రాసెస్ ఫీ కట్టాలని చెప్పి, ఫోన్‌పే ద్వారా అ తని వద్ద ఉన్న రూ.లక్షా 46వేల 595 కాజే శారు. మోసపోయానని గ్రహించిన అతడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారావు

శివ్వంపేట, ఆగస్టు 14:మండలంలోని ఉసి రికపల్లి గ్రామ మాజీ వార్డుసభ్యురాలు జరు పుల పద్మ అనారోగ్యంతో మృతిచెందింది. మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ.5వే లు, నెలకు సరిపడా నిత్యాసర సరుకులు, బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారావు రూ.5 వేలు, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి రూ.6వేల ఆర్థికసాయం అందజేశారు.

బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

చిన్నశంకరంపేట/శివ్వంపేట/నిజాంపేట, ఆగస్టు 14: ఆదర్శ పాఠశాలలోని అర్హులైన ఉపాధ్యాయులకు ప్రభుత్వ పదోన్నతులు కల్పించాలని చిన్నశంకరంపేట ఆదర్శ ప్రిన్సి పాల్ శ్రీదేవి కోరారు. బుధవారం పాఠశా లలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. జీతాలు సమయానికి రాకా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. 11 ఏండ్లుగా బదిలీలు చేపట్టలేదని, దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలు పడుతూ పాఠశాలకు వస్తున్నామన్నారు.కార్య క్రమంలో ఉపాధ్యాయులు, కరీముల్లా, సాయిచరణ్, స్రవంతి, రాజశ్రీ, ప్రభాకర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, నరసింహులు పాల్గొన్నారు. నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో టీబేస్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రమోషన్ పొందిన బంజారా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో టీబేస్ రాష్ట్ర అధ్య క్షులు పీపీరాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరాం రాథోడ్, జిల్లా అధ్యక్షులు జాదవ్ రాంచందర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణిరామ్, ఎంతావో బుచ్యానాయక్ తదిత రులు పాల్గొన్నారు.

నిజాంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వ ర్యంలో బదిలీపై వెళ్తున్న ఎంపీవో రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ వినయ్‌కుమార్‌కు సన్మా నించారు.